# The News Bulletin

**Government Degree College**
**Karvetinagaram**
**Chittoor, A. P. 517 582**

**Accredited with 'B' by NAAC**

www.gdcknagaram.edu.in

**ISO 9000:2015 Certified Institution**

## VISION OF THE COLLEGE

With the noble aim of all round development of rural students, the institution aspires to provide potential education and mould them with knowledge, application, skill development, accountability, commitment with prime focus on human values and social responsibility.

**Editorial Board**

**Dr. Bala Subramanayam Achari**
Lecturer in Physics

**Dr. Dhananjaya Reddy**
Lecturer in Mathematics

**Dr. P.Venkatesan**
Lecturer in Telugu

**Dr. C.N.Latha**
Lecturer in English

**Principal's Desk**

Our Institution strives for the multifaceted development of Rural Poor students in this regard, a variety of activities are being organized.

**Dr. S.Vijayulu Reddy**
**Principal**

| S.No. | Contents | Page No. |
|---|---|---|
| 1 | Community Service Project awareness | 2-3 |
| 2 | Importance of YOGA | 4 |
| 3 | CSP VIVA VOCE | 5 |
| 4 | International YOGA Day | 5 |
| 5 | JKC Placement Awareness | 7 |
| 6 | Felicitation to Best YOGA Practitioner | 8 |
| 7 | International Day against Drug abuse & illicit trafficking | 9-11 |
| 8 | Practice on Precise Writing | 12 |
| 9 | Group Discussion | 13 |
| 10 | Quiz Programs | 14-15 |

## COMMUNITY SERVICE PROJECT AWARENESS

Engaging in community service provides students with the opportunity to become active members of their community and has a lasting, positive impact on society at large. Community service or volunteerism enables students to acquire life skills and knowledge, as well as provide a service to those who need it most.



# సమాజం పట్ల అవగాహనకు సర్వేలు దోహదం

**సామాజిక సర్వేలో కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు**

**డిగ్రీ ప్రథమ , ద్వితీయ సంవత్సరం కోర్సుల్లో నూతన విధానం**

**సామాజిక సేవ ప్రాజెక్టు రిపోర్టు రూపకల్పనలో భాగస్వామ్యం**

కార్వేటినగరం జనం కోసం న్యూస్: డిగ్రీ పట్టా పొందాలంటే గతంలో మూడు సంవత్సరాలు చదువుకోవడం ఏడాది చివరిలో పరీక్షలు రాయడం ఆనవాయితీగా కొనసాగే ప్రక్రియ. ప్రస్తుతం డిగ్రీ విద్యార్థులు ప్రాజెక్టు పనులు విధిగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నూతన డిగ్రీ విద్యావిధానాన్ని అమలు చేసింది. డిగ్రీ నూతన కోర్సులో భాగంగా ఈ ఏడాది నుంచి మొదటి ,రెండవ సంవత్సరం విద్యార్థులు ఏదో ఒక రంగం పై ప్రాజెక్టు తయారు చేసి అందించాల్సి ఉంటుంది. ఈ సామాజిక సర్వేలో గ్రామాలలోని ప్రజల ఆర్థిక సామాజిక స్థితిగతులపై వివరాలను సేకరించి దానికి సంబంధించిన రిపోర్టులను తయారుచేసి. అధ్యాపకులకు అందించాల్సిన అవసరం విద్యార్థులపై ఉన్నది. ఇందులో భాగంగా కార్వేటినగరం డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు గ్రామాలలో సామాజిక సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామాల్లోని ప్రజల ఆహారపు అలవాట్లు, మొబైల్ వినియోగం, యువత స్వయం ఉపాధి అవకాశాలు, పర్యాటకం, బ్యాంకింగ్ సేవలు, ప్రజా పంపిణీ వ్యవస్థలో మార్పులు తదితర అంశాలపై విద్యార్థులు సర్వే చేపడుతున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు వేసవి సెలవుల అనంతరం గ్రామాల్లో తాము చేపట్టిన సామాజిక సర్వే అంశాలను పొందుపరిచి చేపట్టిన రిపోర్టులను అధ్యాపకులకు అందించిన ఎడల సర్వే ఆధారంగా వారికి మార్కులు అందించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ డాక్టర్ సీతా విజయలు రెడ్డి తెలిపారు.

**సమాజం పట్ల అవగాహన కల్పించేందుకే సర్వేలు:**
**ప్రిన్సిపాల్ డాక్టర్ సీతా విజయలురెడ్డి**

ప్రజల జీవన విధానం సమాజం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకే సామాజిక సర్వే కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా విద్యార్థుల ద్వారా చేపడుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీత విజయ రెడ్డి స్పష్టం చేశారు. విద్యార్థులకు విద్య తోపాటు సామాజిక సేవా రంగాలలో అవగాహన ఆసక్తి కల్పించేందుకే నూతన విద్యా విధానం ద్వారా సర్వే కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు.




A community project is a term applied to any community-based project. This covers a wide variety of different areas within a community or a group of networking entities. Projects can cover almost anything, including the most obvious section of concern to any community, the welfare element.

# Importance of YOGA



గురువారం 16 జూన్ 2022 జనం కోసం చిత్తూరు

## రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు యోగా తోడ్పడుతుంది

### కార్వేటినగరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలురెడ్డి స్పష్టం

కార్వేటినగరం జనం కోసం న్యూస్: యోగా చేయడం వల్ల రోగనిరోధక శక్తి పెంపొందించేందుకు తోడ్పడుతుందని దీనిని క్రమం తప్పకుండా ప్రతి ఒక్కరూ చేపట్టాల్సిన అవసరం ఉందని కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలురెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కళాశాల విద్యార్థులకు యోగా పట్ల అవగాహన కల్పించడమే కాకుండా దానిని అనుసరించే విధానం గురించి వివరించారు. యోగకు 5 వేల సంవత్సరాల చరిత్ర ఉందని ఇది కేవలం శరీరం పై మాత్రమే ప్రభావం చూపించదు. శరీరంతో పాటు మెదడు మరియు ఆత్మ ఇలా అన్నింటిని వృద్ధి చేయడంలో యోగ కీలక పాత్ర పోషిస్తోందని స్పష్టం చేశారు. ఎవరైతే బాగా ఆరోగ్యంగా ఉండాలని ఎక్కువ కుతూహలంగా వ్యవహరిస్తారో, అటువంటి వ్యక్తులందరూ కూడా ఇప్పుడు యోగ వైపే చూస్తున్నారు. అందుకు కారణం ఇది నరాల లోపల ఏదైనా అడ్డుపడితే వాటిని తొలగిస్తుంది. క్రమం తప్పకుండా యోగ చేయడం ద్వారా వృద్యాప్యంలో వచ్చే బోలు ఎముకల వ్యాధి మరియు కీళ్ల నొప్పులకు దూరంగా ఉంచగలదన్నారు. శరీరంలో ఉన్న హార్మోన్ల ఉత్పత్తిని నియంత్రించడానికి యోగ ఎంతగానో సహాయపడుతుంది. మన శరీరం సరైన పద్ధతిలో పనిచేయాలంటే అందుకు ఖచ్చితత్వంతో కూడిన హార్మోన్ల ఉత్పత్తి జరగటం చాలా ముఖ్యం. హార్మన్ల అసమతుల్యత చోటుచేసుకోకుండా ఉండటాన్ని యోగ నియంత్రిస్తుంది మరియు సరైన పద్ధతిలో పనిచేయడానికి ఎంతగానో సహాయపడుతుంది. యోగ వల్ల శారీరిక మరియు మానసిక ఆరోగ్యం ఎంతగానో మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ప్రసాద్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ధనంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# CSP VIVA VOCE

## Community Service Project- VIVA



# INTERNATIONAL YOGA DAY

International Yoga Day is celebrated in the college campus on 21.06.2022 to spread awareness about the invaluable benefits of Yoga. Principal addressed and told that it helps the students to understand how to maintain harmony between body and mind. All the teaching staff, students are gathered and performed Yoga together.



## మానవ జీవన విధానంలో యోగ సర్వరోగ నివారిణి

కార్వేటినగరం జనం కోసం: మానవ జీవన విధానంలో నిత్యం యోగను చేయడం శారీరకంగా, మానసికంగా మనిషి దృఢంగా ఉంటడంతో పాటు సర్వరోగా నివారిణిగా పనిచేస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. విజయులు రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ యోగ డే సందర్భంగా డిగ్రీ కళాశాలలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయ సభ్యుల ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు యోగసనాలు వేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయులు రెడ్డి మాట్లాడుతూ యోగాసనాలు, ధ్యానం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# JKC
# Placement awareness program

An awareness program was conducted in our college on 24th to motivate the students on the requirements in Apollo Pharmacy. The Apollo Pharmacy is expanding its branches in and around Karvetinagaram. For this, the eligibility and mode of placements were explained to the students by HR from Apollo Pharmacy



**24న కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా**

కార్వేటినగరం జనం కోసం : నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశా ల నందు ఈనెల 24 వ తేదీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విజయు లు రెడ్డి మంగళవా రం తెలిపారు. కళాశాలలోని జేకేసి ఆధ్వర్యంలో అపోలో ఫార్మసీ సంస్థ ఉద్యోగాల కొరకు ఎస్ఎస్సీ, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఫార్మసీ చేసినా అభ్యర్థులు హాజరుకావచ్చని తెలిపారు. అలాగే ఇంటర్వ్యూకు హాజరుకాబో వు అభ్యర్థులు విద్యార్హతకు సంబంధించిన సర్టిఫికేట్స్ జెరాక్స్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్కు, 4పాస్పోర్ట్ సైజు పొటోలు తీసుకుని రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు కొరకు జేకేసి కోఆర్డినేటర్ డాక్టర్ లత 9440204787, మెంటర్ లోకేష్ 9912666402ను సంప్రదించాలని కోరారు.



**24న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా**

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 24న శుక్రవారం ఉదయం 10:30 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయులు రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెకెసి ఆధ్వర్యంలో అపోలో ఫార్మసీ సంస్థ ఉద్యోగుల కొరకు పదో తరగతి. ఇంటర్. డిగ్రీ .పీజీ. ఫార్మసీ చేసిన అభ్యర్థులు హాజరు ఇంటర్వెల్‌కు హాజరు కావచ్చు తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే విద్యార్థులు విద్యకు సంబంధించిన సర్టిఫికెట్లు జిరాక్స్ ఆధార్ కార్డు బ్యాంక్ పుస్తకం 4 పాస్ పోర్ట్ సైజు ఫోటోలు తీసుకురావాలని తెలిపారు.



# Felicitation to Best Yoga Practitioner

## యోగా ప్రతిభ చూపిన అధ్యాపకులకు సన్మానం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** యోగాలో ప్రతిభ చూపిన అధ్యాపకునికీ బహుమతి ప్రదానం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయులు రెడ్డి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో కళాశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న జోగి ప్రసాద్ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా తమిళనాడు రాజ భవనములో యోగా ప్రతిభకనపరిచినందుకు ప్రశంస పత్రాన్ని అందజేశారు. అధ్యాపకులు వ్యాయామ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.



ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్



# International Day against Drug Abuse and illicit trafficking

World drug day is marked on 26 June every year to strengthen action and cooperation in achieving a world free of abuse. Drug day is conducted in the college campus. The Chief guest Sri Madhusudana Rao, Asst. Commissioner, explained in detail about the theme "Addressing drug challenges in health and humanitarians crises". This event spreads awareness about the dangerous of drug abuse how just to adult but also to children.



సమావేశంలో ప్రసంగిస్తున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయులు రెడ్డి

## మాదక ద్రవ్యాల నివారణ ఉపాయాలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల వాడకం- దుష్ప్రభావాలు నివారణ ఉపయోగాలు అంశంపై వ్యక్తితో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయులు రెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను దూరంగా ఉండడం వలన యువత భవిష్యత్తులో మంచి విజయాలు సాధించడానికి అవకాశాలున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లతా, శ్రీనివాస, కార్తీక్, జోగి ప్రసాద్, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# మారక ద్రవ్యాల నిషేధానికి తోడ్పడదాం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మారక ద్రవ్యాలు మత్తుపదార్థాల నిషేధానికి కొనసాగిస్తు తోడ్పాటు ఇస్తామని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిజ్ఞ నిర్వహించారు. జూన్ 26 న అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు మాదక ద్రవ్యాలపైవాదకం అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మారక ద్రవ్యాలు మత్తు పదార్థాలు బయటపడితే ఆరోగ్యం పూర్తిగా చీసుకుని అలాగే జీవితం చిన్నాభిన్నం అవుతుందని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ విజయులు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు చేసుకుంటే అనారోగ్యం పాలవుతాడు అని తెలిపారు. చుట్టుపక్కల ఎవరైనా ఇలాంటి వ్యసనాలకు బానిసగా మారినట్లు తెలిస్తే వెంటనే ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో వారికి సమాచారం ఇవ్వాలన్నారు. విద్యార్థులచే ప్రసంగ పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనపరిచిన వెంకటాద్రికి మధు మోహన్ రావు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు, ఎస్ సి బి సీఐ నాగరాజు ఏఎస్ఐ ముని కృష్ణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.




సమావేశంలో ప్రసంగిస్తున్న స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అసిస్టెంట్ కమిషనర్ మధు మోహన్ రావు


## అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం
## ప్రభుత్వ డిగ్రీ కళాశాల
## కార్వేటినగరం











# మాదకద్రవ్యాలకి దూరంగా ఉండాలి




**- ఎస్ ఈ బి అసిస్టెంట్ కమిషనర్ మధు మోహన్ రావు**

కార్వేటినగరం జనం కోసం : కార్వేటి నగరం మండలం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస ఈ బి అసిస్టెంట్ కమిషనర్ మధు మోహన్ రావు విచ్చేశారు ఈ కార్యక్రమంలో లో ఆయన మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థి దశలో చదువు పై ధ్యాస పెంచి ఉన్నత స్థాయికి వెళ్లి తమ గౌరవం పెంచుకోవాలని ఆశించారు. మాదక ద్రవ్యాలు అరికట్టడంలో యువత ముందు ముందు ఉండాలి అని చెడు వ్యసనాలకులోబడి భవిష్యత్తు పాడుచేసుకోవద్దు అని సూచించారు.

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయులు రెడ్డి మాట్లాడుతూ పొగాకు పదార్థాలకు మరియు మద్యపానలకు దూరంగా ఉండాలని తెలిపారు. మాదకద్రవ్యాల వ్యాపారులు విద్యార్థులకు మాయమాటలు చెప్పి తమ వ్యాపారాలకు వాడుకుంటున్నారు విద్యార్థులు వారి మాటలు విని చెడు వ్యసనాలకు లోనుకాకుండా విద్యార్థి దశలోనే బాగా చదువుకొని ఉపాధిని పెంచుకునే మార్గం ఎంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ ఈ బి, సిఐ .నాగరాజు, ఎస్సై భాస్కర్, ఇంటిలిజెన్స్ ఎస ఈ బి యస్ ఐ పృథ్వీరాజ్, కళాశాల అధ్యాపకులు రాజశేఖర్, కార్తీక్ యస్ ఈ బి సిబ్బంది మరియు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉందాం




మాట్లాడుతున్న అసిస్టెంట్ కమిషనర్ మధుమోహన్‌రావు




పాలసముద్రం : బలిజకండ్రిగలో ర్యాలీ

కార్వేటినగరం: మాదక ద్రవ్యాల నిషేధానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని జిల్లా అసిస్టెంట్ కమిషనర్ మధుమోహన్‌రావు తెలిపారు. ఈనెల 26న మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల బారిన పడితే ఆరోగ్యం పూర్తిగా క్షీణిస్తుందని, అలాగే కుటుంబం ఛిన్నాభిన్నం అవుతుందని తెలిపారు. తమనే నమ్ముకున్న కుటుంబ సభ్యులు దిక్కులేని వారవుతారని పేర్కొన్నారు. కొందరు క్షణికావేశాలకు మత్తు పదార్థాలను అలవాటు చేసుకుంటూ అనారోగ్యం పాలవుతున్నారని చెప్పారు. వ్యసనాలకు బానిసైన వారి వివరాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోకు ఎవరైనా సమాచారం ఇవ్వొచ్చని తెలిపారు. డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయులురెడ్డి మాట్లాడుతూ యువత మత్తుకు బానిలై జీవితాలను నాశనం చేసుకోకుండా, విద్యపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మాదక ద్రవ్యాలు-దుష్పరిణామాలు అనే అంశంపై ప్రసంగ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థి వెంకటాద్రికి అసిస్టెంట్ కమిషనర్ నగదు బహుమతిని అందించారు. విద్యార్థులు మాదక ద్రవ్యాల నిషేధానికి తోడ్పాటు అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

**మత్తుకు బానిస కావద్దు**

పాలసముద్రం: యువత మత్తు పదార్థాలకు బానిస కాకూడదని ఎస్ఐ బి.సురేష్ తెలిపారు. గురువారం బలిజకండ్రిగలో మద్యం, గంజాయి, మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలైతే ఆరోగ్యం క్షీణిస్తుందన్నారు. యువత క్రమశిక్షణతో నడుచుకుంటూ బాగా ఉన్నతంగా రాణించాలని తెలిపారు. మత్తు పదార్థాలు వినియోగిస్తే కలిగే అనర్థాలపై విద్యార్థులు గ్రామీణులను చైతన్యం చేయాలని తెలిపారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదం



# Practice on Precise Writing

Department of English conducted Precise writing practice for the Students. Instruction were given to improve their regular writing practice in order to acquire language skills.



# Group Discussion

Department of Economics conducted group discussion program on 29 June. Economics students are participated dynamically in this program. The department in charge addressed the students and told them that they should learn and enhance the skills along with group subjects for building up their careers



# Quiz Program

Department of Computer Science conducted Quiz Program on 29 June. Computer science students are participated dynamically in this program. The department in charge addressed the students and told them that they should learn these soft skill along with hard skills for building up their careers



# Quiz Program

Department of Art Department conducted Quiz Program on 30 June. Arts students are participated dynamically in this program. The department in charge addressed the students and told them that they should learn these soft skill along with hard skills for building up their careers

